తెలుగు డైలీ డిజిటల్

# సిరి

...People Voice | www.siridaily.com

ఆదివారం, జనవరి 05, 2025 | సంపుటి-1 సంచిక-25 పేజీలు - 8

The Largest Readers Local Digital



సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతిని స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శనివారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే కలెక్టర్‌తో చర్చించారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తిచేయాలని కలెక్టర్‌ను కోరారు. గత ప్రభుత్వంలో మంజూరైన నిధులను విడుదల చేయాలని ఎమ్మెల్యే కోరారు.

- సంగారెడ్డి, (సిరి న్యూస్)




# కొత్త ఆశలు నెరవేరేనా?

- రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని ఆశ
- రైతుభరోసా కోసం ఎదురుచూపులు
- పదవులు ఆశిస్తున్న నాయకులు
- అందరి చూపు సంక్రాంతి వైపు

## నూతన సంవత్సరం..నూతన పనులకు స్వాగతం



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు గత సంవత్సరానికి వీడ్కోలు పలికి...కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. సంవత్సరం మొత్తం బాగుండాలని, అన్నీ కలిసి రావాలని మొదటిరోజున దేవాలయాలు, చర్చిలకు వెళ్ళి ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేవారు. కోరికలు నెరవేరాలని మొక్కుకున్నారు. అలాగే ఈ ఏడాది ప్రభుత్వ హామీల్లో భాగమైన కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకం అమలు కావాలని, వాటితో తమకు లబ్ధి చేకూరాలని ఆశగా ఎదురు చూస్తున్నారు. కొత్త సంవత్సరంలో మున్సిపాలిటీ, స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో పదవులు దక్కాలని, నామినేటెడ్ పదవులు అందాలని నాయకులు కోరుకుంటున్నారు.

వివరాలు 2లో

– (ప్రత్యేక ప్రతినిధి – సిరిన్యూస్)

# రోడ్డు ప్రమాదాలు నివారించాలి



- ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి
- రోడ్డు భద్రత మాసోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలి
- విస్తృతంగా జిల్లాలో ప్రచార కార్యక్రమాలు, ర్యాలీలు చేపట్టాలి
- అధికారులతో మంత్రి పొన్నం వీడియో కాన్ఫరెన్స్
- జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించాలి
- సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి

7

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

- సంగారెడ్డి, (సిరిన్యూస్)

# మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి

- వైఎస్ హయాంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించారు
- మహిళలఅభ్యున్నతికి పెద్దపీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి
- టీజీఐఐసీ చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి

7



# హత్య కేసులో నిందితుడి అరెస్ట్

- మహిళతో ఏడాదిగా సహజీవనం
- ఇద్దరి మధ్య డబ్బుల విషయంలో గొడవలు
- మహిళను హత్యచేసిన సూరజ్ కుమార్ చంద్రవంశీ

7



# బ్యాటు పట్టు.. కప్పు కొట్టు



టోర్నీ నిర్వాహణకు బాగారెడ్డి స్టేడియం ముస్తాబు

- నేటినుంచి బాగారెడ్డి స్టేడియం గ్రౌండ్లో ఖిజార్ యాపై టోర్నమెంట్
- విన్నర్ కు రూ.6.11 లక్షలు..
- రన్నర్ కు రూ.3.55 లక్షలు..
- అదృష్టం ఎవరిని వరించనుందో?
- యువతలో క్రీడాస్ఫూర్తిని చాటేందుకే క్రీడలు
- టోర్నీ నిర్వాహకులు ఖిజార్ యాపై

6

# కొత్త ఆశలు నెరవేరేనా?

- నూతన సంవత్సరం..నూతన పనులకు స్వాగతం
- రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని ఆశ
- రైతుభరోసా కోసం ఎదురుచూపులు
- పదవులు ఆశిస్తున్న నాయకులు
- అందరి చూపు సంక్రాంతి వైపు






(ప్రత్యేక ప్రతినిధి - సిరిన్యూస్) : కొత్త సంవత్సరంలో జరిగే మున్సిపాలిటీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్న వారు పదవులు దక్కాలని కోరుకుంటున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1615 గ్రామ పంచాయతీల పరిధిలో ఎన్నికలు జరగనున్నాయి. అలాగే ఉమ్మడి జిల్లాలోని మున్సిపాలిటీల పాలకవర్గం గడువు త్వరలో ముగియనుంది. అదే విధంగా ఎంపిటీసీలు, జడ్పీటీసీల ఎన్నికలతో పాటు ఎంపీపీలు, జిల్లా పరిషత్ పాలక మండలి ఎంపిక కూడా ఈ ఏడాదిలోనే జరుగుతుంది. వీటితో పాటు నామినేటెడ్ పదవులైన ఎమ్మెల్సీలు, ఇతర కార్పోరేషన్ చైర్మన్ల పదవుల కోసం జిల్లాల నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు. అన్నీ కలిసొచ్చి పదవులు వరించాలని ఆశిస్తున్నారు.

### చేయూత కోసం ఎదురుచూపు...

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వృద్ధులు, దివ్యాంగులు, వితంతులు, నేత, గీత, బీడీ కార్మికులు తదితరులు ఆసరా పింఛన్ తీసుకుంటున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారుగా 3-3.5 లక్షల మంది పొందే పింఛన్ ఈ ఏడాది నుంచి ప్రస్తుతం ఇస్తున్న దివ్యాంగ పింఛన్ రూ.3016లకు గాను రూ.6వేలు, ఇతర పింఛన్ రూ.2016లకు గాను రూ.4వేలకు పెంచుతామని మంత్రులు, ఎమ్మెల్యేలు చెప్పడంతో వాటికోసం ఎదురు చూస్తున్నారు.

### ఇందిరమ్మ ఇళ్లపై ఆశలు

ఇల్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఆ దిశగా లబ్ధిదారుల ఎంపికకు కసరత్తు చేస్తోంది. ప్రజాపాలన కార్యక్రమంలో ఇల్లు కావాలని ఉమ్మడి జిల్లాలో లక్షలాది గా దరఖాస్తులు వచ్చాయి. వాటితో పాటు ఆయా మున్సిపాలిటీలలో వేలాది గా దరఖాస్తులు వచ్చాయి. అయితే నిజమైన లబ్ధిదారుల ఎంపిక కోసం సర్వే సాగుతోంది. కొత్త సంవత్సరంలో కొత్త ఇల్లు భాగ్యం కలుగుతుందనే ఆశతో అర్హులైన లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు



### రేషన్ కార్డులపై ఆశలు...

రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేల వరకు సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటనలు చేస్తున్నారు. దీంతో సంవత్సరాల తరబడి రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న వారు కొత్త సంవత్సరంపై ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 5 లక్షలకు పైగా ఆహార భద్రత కార్డులు ఉన్నట్లు తెలుస్తోంది. సుదీర్ఘకాలంగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు. దీంతో కొత్తగా పెళ్లి అయిన వారికి కార్డులు లేవు. అదే విధంగా పిల్లల పేర్లు నమోదు కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు లక్షన్నరకు పైగా మంది కొత్త రేషన్ కార్డులు కావాలని దరఖాస్తు చేసుకున్నారు. వీరందరూ ఈ ఏడాదిలో కొత్త రేషన్ కార్డులు రావాలని కోరుకుంటున్నారు.

### సాగు సాయం కోసం...

గత ప్రభుత్వం రైతుబంధు పేరుతో వానాకాలం, యాసంగి పంటలకు ఎకరాకు రూ.5వేల చొప్పున రెండు పంటలకు సంవత్సరానికి రూ..10వేలు పెట్టుబడి సాయం అందించేది. కానీ ఏడాదిగా రైతుబంధు (రైతు భరోసా) సాయం అందడం లేదు. అయితే ఈ పథకాన్ని కాస్త మార్పు చేసి పది ఎకరా లోపు రైతులకు మాత్రమే పెట్టుబడి సాయం ఇస్తామని ప్రజాప్రతినిధులు చెబుతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా లక్షలాది ఎకరాల్లో రైతులు సాగు చేసుకుంటున్నారు.



# ఎవరిని అడిగి సర్వే చేస్తున్నారు?

- రోడ్డు సర్వే పనులను అడ్డగించిన గ్రామస్తులు
- మేము పుట్టింది ఇక్కడే పెరిగింది ఇక్కడే
- ఇప్పుడు వచ్చి రోడ్డు కోసం ఇల్లు కూల్చి వేయమంటారా..
- మా ప్రాణాలు పోయినా సరే స్థలాన్ని వదిలేది లేదు
- ఏ అధికారులు వస్తారు.. ఏ ఎమ్మెల్యే వస్తాడు,, రమ్మనండి..
- మేము మాట్లాడుతాం అంటూ శాంతినగర్ కల్వకుంట గ్రామస్తుల ఆగ్రహం..



సంగారెడ్డి జనవరి 4 సిరి న్యూస్ : గత కొన్ని సంవత్సరాలుగా కల్వకుంట గ్రామంలో నివాసం ఉంటున్న మేము ఇప్పుడు రోడ్డు కోసం మా ఇళ్లను కూల్చివేస్తారా.... అంటూ కల్వకుంట గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డికి చెందిన శాంతినగర్ నూతన బస్టాండ్ సమీపం లో నుండి ఐబిటి వరకు 60 ఫీట్ల రోడ్డు విస్తరణ పనుల కోసం అధికారులు శనివారం సర్వే చేసేందుకు గ్రామానికి వచ్చారు. మెయిన్ రోడ్డు నుంచి దుకాణ సముదాయముల వరకు 80 ఫీట్లు, అలాగే కల్వకుంట్ల గ్రామంలో 50 ఫీట్లు రోడ్డు విస్తరణ పనుల కోసం మున్సిపల్ అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన రామా గౌడ్, మల్లేశం గౌడ్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఇక్కడ నివాసం ఉంటున్నామని, అసలు ఇక్కడ రోడ్డు లేదు. ప్రభుత్వానికి సంబంధించిన రోడ్డు లేనే లేదు. ఇప్పుడు రోడ్డు కోసం మున్సిపాలిటీ వాళ్లు కొలతలు తీసుకుంటున్నారు మిమ్ముల్ని ఎవరు పంపించారు.... ఈ రోడ్డు మార్గం కూడా పట్టాల్యాండే.... మా ప్రాణాలు పోయినా సరే స్థలాన్ని వదిలేది లేదు. మీకు రోడ్డు కావాలనుకుంటే వెనుక వైపు నుంచి వేసుకోండి. మా ఇళ్ల జోలికి రాకండి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీకు రోడ్డు కావాలనుకుంటే కలకుంటే వెనకాల వైపు నుంచి వేసుకోండి ఆ కల్వకుంట గ్రామం నుండి మాత్రం రోడ్డు వేయనివ్వమన్నారు.

### మా యొక్క ఇండ్లను కూల్చుకోమంటారా

ఎట్టి పరిస్థితుల్లోనూ కల్వకుంట గ్రామం నుండి ఐబిటి వరకు వేరే మార్గం ద్వారా రోడ్డు వేసుకోవాలని మా ఇళ్లకు ఏమైనా కూల్చి వేత లాంటి కార్యక్రమాలు చేస్తే చూస్తూ ఊరుకోమని గ్రామస్తులు తెలిపారు. వ్యాపారం వాణిజ్య షాప్ యాజమాన్యం వారు కూడా మేము తీవ్రంగా నష్టపోతాం.. మెయిన్ రోడ్ కమాన్ నుండి కల్వకుంట వరకు శాశ్వతంగా నిర్మాణం చేసుకున్న దుకాణ సముదాయాలు, నివాసాలు, సర్వే చేయడం వల్ల నేను తీవ్రంగా నష్ట పోతామని ఎంతో కష్టపడి కట్టుకున్న నివాసాలు ఇప్పుడు వచ్చి సర్వే పేరుతో రోడ్డు వెడల్పులో భాగంగా తమకు తీవ్ర నష్టం జరుగుతుందని, శాంతి నగర్ , కల్వకుంట గ్రామస్తులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఏ అధికారులు వస్తారో ఏ ఎమ్మెల్యే వస్తాడు రమ్మనండి మేము మాట్లాడుతాం.. మా యొక్క కల్వకుంట శివారు, అటు పాత బస్టాండ్ వరకు, ఇటు మహిళా ప్రాంగణం వరకు, ఉన్నదని, సంగారెడ్డి లోని, కల్వకుంట శివారు అతిపెద్దదని, కల్వకుంట వ్యవసాయదారులు తెలిపారు. అవసరమనుకుంటే ప్రభుత్వంతో మాట్లాడడానికి సిద్ధంగా ఉన్నామని కల్వకుంట్ల శాంతినగర్ వాసులు పేర్కొన్నారు.





## వరి పొలంలో దూసుకుపోయిన కారు

శివంపేట, జనవరి 4 సిరి న్యూస్

సోంపేట మండలంలోని ఉసిరికాపల్లి గ్రామ శివారులో వెల్దుర్తి నుండి తూప్రాన్ వెళుతున్న మార్గం మధ్యలో శంకర్ తండా దగ్గర అతివేగంతో వరి పొలంలో దూసుకుపోయిన కారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వీరికి తూప్రాన్, వెల్దుర్తి లలో నర్సింగ్ హోమ్ కలదు. డాక్టర్ శ్రీకాంత్, లక్ష్మి లకు స్వల్ప గాయాలయ్యాయి. పోతుల బొగుడ నుండి ఉసిరికాపల్లి చౌరస్తా వరకు ఆరు కిలోమీటర్లు కొత్తగా రోడ్డు వేస్తున్నారు. రోడ్డుపైన కంకర ఉండడం , టర్నింగ్‌లో దిక్కూచి లేక ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

**ఉచిత భోజనం, యూనిఫామ్, పుస్తకాలు అందజేత**
**విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలి**
**అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి**
**10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి, మెటీరియల్ పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్**



**అమీన్పూర్, జనవరి 4 (సిరిన్యూస్) :**

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో చేపడుతున్న సంస్కరణల మూలంగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తోందని అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. వి ఫర్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి, మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతోపాటు ఉచిత భోజనం, యూనిఫామ్, పుస్తకాలు అందించడం జరుగుతుందని, ఈ సదవకాశాన్ని విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వి ఫర్ యు ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక సేవ కార్యక్రమాలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ,కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్,కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, సీనియర్ నాయకులు చంద్రశేఖర్,కొల్లూరు యాదగిరి, వి ఫర్ యు ఫౌండేషన్ అధ్యక్షులు వినోద్ కుమార్, సభ్యులు మల్లికార్జున్, ప్రవీణ్ కుమార్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు ఇంటింటి సర్వే

**వెల్దుర్తి పట్టణ కేంద్రంలో ఇంటింటి సర్వే నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి బలరాం రెడ్డి**



**వెల్దుర్తి, జనవరి 4 (సిరిన్యూస్) :**

ఇందిరమ్మ ఇండ్లకోసం దరఖాస్తు చేసుకున్న పేదల ఆర్థిక స్థితిగతులను పరిశీలించేందుకు, అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు పంచాయితీ కార్యదర్శి బలరాంరెడ్డి వెల్దుర్ది పంచాయితీ కార్యదర్శి బలరాం రెడ్డి ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా దరఖాస్తు చేసుకున్న వారి ఆధార్ కార్డు, రేషన్ కార్డులతో పాటు వారి ఆర్థిక స్థితిగతులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఖాళీ స్థలం ఉన్న వారికి మొదటి విడత లో ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను ఇంటింటి సర్వే జరుపుతున్నట్లు తెలిపారు. సర్వేలో ఖాళీ స్థలం ఉండి ఇల్లు లేని వారికి , ఇండ్లు కూలిపోయిన వారికి, ఇల్లు శిథిలావస్థలో ఉన్న వారికి మొదటి విడతలో మంజూరు అయినవన్నారు. అర్హులను ఎంపిక చేసేందుకు సర్వే చేస్తున్నామని, కావున సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి పట్టణ పంచాయతీ కార్యదర్శి బలరాం రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించాలి

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు కార్యకర్తలు కృషిచేయాలి**
**మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పిలుపు**

**మనోహరాబాద్, జనవరి 4 (సిరిన్యూస్) :**

సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించాలని మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు. శనివారం ఆయన చిన్న శంకరంపేట మండలం కోరివిపల్లి గ్రామానికి వెళ్తుండగా మనోహరాబాద్ మండలం కాల్లకల్ గ్రామ శివారులో ఆయనకు రాష్ట్ర నాయకుడు, మనోహరాబాద్ తాజా మాజీ సర్పంచ్ చిటుకుల మైపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డిలతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు. మనోహరాబాద్ మండలానికి కూతవేటు దూరంలో ఉన్న మేడ్చల్, షామీర్ పేట పట్టణాలకు మైనంపల్లి హనుమంతరావు కృషి వల్ల సీఎం రేవంత్ రెడ్డి మెట్రో రైల్ మంజూరు చేశారని ఇందుకోసం మైనంపల్లి హనుమంతరావును వారు అభినందించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అధిక సంఖ్యలో గెలుపొందడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని మైనపల్లి హనుమంతరావు నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాళ్లకల్ పట్టణ అధ్యక్షుడు కొత్త కాపు శ్రీనివాస్ ముదిరాజ్, నాయకులు లక్ష్మీ నరసింహ గౌడ్, శ్రీహరి గౌడ్, గణేష్ గౌడ్, మైనార్టీ నాయకుడు ఇర్ఫాన్, గంట రాజు, రఘు, బక్క రమేష్ ముదిరాజ్



## శబరి యాత్రకు తరలిన అయ్యప్ప భక్తులు

**బంగారమ్మ దేవాలయంలో గురు స్వామి జగ్గ ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం**



**మనోహరాబాద్, జనవరి 4 (సిరిన్యూస్) :**

కఠోరమైన నియమ నిబంధనలతో దీక్ష చేపట్టిన అయ్యప్ప భక్తులు ఇరుముడితో శబరి మలై యాత్రకు తరలి వెళ్లారు. బిజెపి రాష్ట్ర నాయకుడు మనోహరాబాద్ మండలం కాల్ల కల్ తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ తో పాటు అయ్యప్ప భక్తులు రంజిత్ రెడ్డి పలువురు భక్తులకు శనివారం మండలంలోని కాళ్ళ కల్ బంగారమ్మ దేవాలయంలో గురు స్వామి జగ్గ ప్రబాకర్ గౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులకు ఇరుముడి కట్టారు. అనంతరం దేవాలయంలో భజన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురు స్వాములు పురం గిరిధర్ గురు స్వామి, కనిగిరి రవి, తుమ్మల రాజు గురు స్వాములు, ఐలేష్ యాదవ్, నత్తి బాలరాజ్, గుజ్జల స్వామిలు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో ఇరుముడి కార్యక్రమం

**బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి ప్రత్యేక పూజలు**



**రామచంద్రపురం, జనవరి 4 (సిరిన్యూస్) :**

భేల్ టౌన్షిప్‌లో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడిని కట్టుకున్నారు. అయ్యప్ప స్వామి పూజ అనంతరం ఇరుముడితో శబరికి బయల్దేరారు. ఈ కార్యక్రమంలో శాసన సభ మండలి మాజీ ప్రొటెం ఛైర్మన్ భూపాల్ రెడ్డి,భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి కుటుంబ సభ్యులు,బిఆర్ఏస్ నాయకులు తదితరులుహాపాల్గొన్నారు.

## నిరుపయోగంగా పశువుల నీటి తొట్టి

**మరమ్మతులు చేయమంటే బడ్జెట్ లేదంటున్న అధికారులు..**
**పట్టించుకోని స్పెషల్ ఆఫీసర్**



**మునిపల్లి, జనవరి 4 (సిరిన్యూస్) :**

మండలంలోని మల్లికార్జున పల్లి గ్రామంలో పశువుల నీటి తొట్టి నిరుపయోగంగా మారింది. తొట్టి నుంచి నీళ్లు లీకవుతున్నాయి. మరమ్మతులు చేయకపట్టించుకునేవారు లేదు. 10నెలలనుంచి మరమ్మత్తులకు నోచుకోలేదు. దీంతో పశువులను దాహార్తిని తీర్చడానికి ఇబ్బందిగా ఉందని రైతులు, పశువుల కాపరులు చెబుతున్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా బడ్జెట్ లేదని చెబుతున్నారని గ్రామస్థులు వాపోయారు. స్పెషల్ ఆఫీసర్‌కు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను గ్రామసభ దృష్టికి తీసుకెళ్దామన్నా స్పెషల్ ఆఫీసర్ గ్రామసభ నిర్వహించడంలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి నీటి తొట్టిని మరమ్మత్తులు చేయించాలని గ్రామంలోని రైతులు, పశువుల కాపరులు కోరుతున్నారు.

# మీలో మార్పు రావాలి.. మళ్లీ వస్తాను..

**తల్లిదండ్రులు చెప్పిన విధంగా నడిచుకోవాలి**
**పదవ తరగతిలో ఉత్తీర్ణులై మంచి పేరు ప్రతిష్టలు తేవాలి**
**విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ తీసుకున్న ఆర్డీవో జయ చంద్రారెడ్డి**
**ఈసారి పదవ తరగతిలో ఉత్తీర్ణత శాతం పెరగాలని**
**ఉపధ్యాయులకు సూచించిన ఆర్డీవో**



మనోహరాబాద్. జనవరి 4 (సిరిన్యూస్) :

ఉన్నత చదువుల కోసం మీలో మార్పు రావాలి... మళ్లీ వస్తాను... మరిన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలి అని విద్యార్థులకు తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి సూచించారు. శనివారం మండలంలోని కాళ్ళ కల్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ముందుగా 10వ తరగతి విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ తీసుకున్నారు. తటపటాయించ కుండా క్లుప్తంగా అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని త్వరలో జరిగే పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచాలని విద్యార్థులకు సూచించారు. మళ్లీ వస్తాను.. అడిగిన ప్రశ్నలకు అన్ని సూటిగా సమాధా నాలు ఇవ్వాలి అని విద్యార్థులకు హితబోధ చేశారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చెప్పిన విధంగా నడిచి పదవ తరగతిలో ఉత్తీర్ణులై మంచి పేరు ప్రతిష్టలు తేవాలని విద్యార్థులకు తెలిపారు. అనంతరం పాఠశాల హెచ్ఎం నర్సింగ్గం, ఉపాధ్యాయులతో ఆర్డీఓ మాట్లాడుతూ ఈసారి పదవ తరగతిలో ఉత్తీర్ణత శాతం పెరగాలని సూచించారు. పలు రికార్డులను పరిశీలించారు.

# రోడ్డు నియమ నిబంధనలు పాటించాలి

**డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఇన్సూరెన్స్**
**లేకుండా వాహనాలు నడపవద్దు**
**రోడ్డు ప్రమాదాల నివారణపై ఆటో డ్రైవర్లకు అవగాహన**
**కల్పించిన పోలీస్ శాఖ**

రామాయంపేట జనవరి 4 సిరి న్యూస్

మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రోడ్డు భద్రత వారోత్స వాల కార్యక్రమంలో భాగంగా మెదక్ చౌరస్తాలో శనివారం రోజు ఆటో యూనియన్ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా రామాయంపేట ఎస్సై బాలరాజ్ మాట్లాడుతూ జనవరి 1 నుండి 31 వరకు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ రోడ్డు భద్రత నియంత్రణ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ఆటో డ్రైవర్లు కృషి సహాయాన్ని అందిం చడానికి వారికి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. రోడ్డు నియమ నిబంధనలు పాటిద్దాం ప్రజలను రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా కాపాడుకుందామని అన్నారు. అలాగే ఓవర్ లోడ్ వాహనాలు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఇన్సూరెన్స్ లేకుండా నడపవద్దని, ఒకవేళ రోడ్డు నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా వాహనాలు నడిపినట్లు అయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఆటో యూనియన్ డ్రైవర్లు పాల్గొన్నారు.



# స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ రావాలి





**జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆహ్వానించిన సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్**

గుమ్మడిదల, జనవరి 4 (సిరిన్యూస్) :

గుమ్మడిదల మండల కేంద్రంలోని సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న స్వామి వివేకానంద విగ్రహ ఆవిష్కరణకు, ఓపెన్ టు ఆల్ క్రీడా పోటీలకు సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ చెన్నూరు రూపేష్ కు కలవడం జరిగింది అన్నారు పుష్పగుచ్చం అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్భం గా ఈ కార్యక్రమానికి రావలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, దాసరి ఆంజనేయులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవ లక్ష్యంగా పని చేయాలి

**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్**

చేగుంట, జనవరి 4(సిరి న్యూస్):

చేగుంట మండలంలోని కాంగ్రెస్ నాయకులు సమాజానికి మేలు చేసే పనులు చేయాలని చేగుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ అన్నారు. చేగుంట మండల పరిదిలోని చందాయి పేట్ లోగల ప్రాథమిక పాఠశాల లలో పదిహేను లక్షల రూపాయలతో ప్రహరీ గోడ చేపడుతున్న పనులకు శనివారం సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రానున్న స్థానిక ఎన్నికల్లో జనంకు సేవ చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు ముందుకు సాగాలన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు ,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ ముజామిల్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పబ్బ నగేష్ గుప్తా, బాసరాజు, సాయి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలి





**డబుల్ బెడ్ రూం లబ్ధిదారులందరూ కలిసిమెలిసి ఉండాలి**
**అన్ని వసతులను అతి త్వరలోనే కల్పిస్తాం**
**కొన్ని సమస్యలు మీ స్థాయిలో పరిష్కరించుకోవాలి**
**ప్రభుత్వం నుండి, అధికారుల నుండి పూర్తి సహకారం అందిస్తాం**
**సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ బి.చంద్రశేఖర్**

రామచంద్రాపురం, జనవరి 4 (సిరిన్యూస్) :

సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలని సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. శనివారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరు1, 2 లలో డబుల్ బెడ్ రూమ్ పట్టాలు పొందిన ఇండ్ల యజమానులు, సొసైటీ సభ్యులతో అన్ని శాఖల అధికారులతో జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి తో కలిసి తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో అక్కడి సమస్యల గురించి, వసతుల గురించి పరిష్కార దిశగా సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యంగా పట్టా పొందిన లబ్ధిదారులందరూ ఐకమత్యంతో కుటుంబ సభ్యులు లాగా కలిసిమెలిసి ఉండాలని, సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలని చెప్పారు. బేషజాలకు పోకుండా సానుకూల వాతావరణములో జీవనం కొనసాగించాలని, వారందరికీ దిశా నిర్దేశం చేశారు. జీహెచ్ఎంసీ, మున్సిపల్ శాఖల నుండి మీకు అందవలసిన అన్ని వసతులను అతి త్వరలోనే కల్పించడం జరుగుతుందని తెలిపారు. సొసైటీలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకోగానే షాపుల అలాట్మెంట్ చేయడం జరుగుతుందని చెప్పారు. ఇంటి యజమానులందరూ కొన్ని సమస్యలు మీ స్థాయిలో పరిష్కరించుకుంటే అంతకు రెట్టింపు స్థాయిలో ప్రభుత్వం నుండి, అధికారుల నుండి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. సమస్యల పరిష్కారానికి సమిష్టిగా అందరూ కృషి చేయాలని కోరారు. అక్కడి నుండి అన్ని ప్రాంతాలకు బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం, ఇంటి నెంబర్ల కేటాయింపు, విద్యుత్తు, నీటి సౌకర్యం, డ్రైనేజీ సమస్యలు, పారిశుధ్య సమస్యలు, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు, త్వరలోనే ఏర్పాటుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సమావేశానికి ముందు జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ మున్సిపల్ సాధారణ నిధుల నుండి నిర్మింపబడుతున్న ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను, బీటీ రోడ్, స్త్రీ శక్తి మహిళా క్యాంటీన్ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరలోనే ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయవలసిందిగా మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డికి సూచించారు. ఈ సమన్వయ సమావేశంలో తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, తహశీల్దార్ సంగ్రామ్ రెడ్డి, మున్సిపల్ డీఈఈ సత్యనారాయణ, ఎఈఈ మౌనిక, సీడీపీఓ జయరాం నాయక్, ఆర్ఓ వెంకటరామయ్య, మేనేజర్ అఖిల్, జీహెచ్ఎంసీ ఏఈ సత్యనారాయణ, సైట్ ఇంజనీర్ ప్రణీత్, అంగన్వాడి సూపర్వైజర్ జ్యోతి, మున్సిపల్ సిబ్బంది, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరం గేట్రంతోనే అద్భుత విలువిద్య ప్రదర్శన





**రాష్ట్రస్థాయి విలువిద్య పోటీలలో ప్రతిభ కనబరిచిన యువ జ్యోతి క్రీడాకారుడు ఖమ్మం విలువిద్య పోటీలలో 30, 40 మీటర్లలో మెరుగైన స్కోర్ మాస్టర్స్ విలువిద్య పోటీలకు రామాయంపేట కోచ్**

రామాయంపేట, జనవరి 4 సిరి న్యూస్ :

అత్యంత దుర్వేదమైన ధనుర్విద్య ప్రాచీన కాలం నుండి కూడా ఎంతో శ్రమకు వచ్చి శిక్షణ పొంది ఏకాగ్రత తో మాత్రమే గురువు కను సన్నలలో అనుక్షణం సాధన చేస్తుంటే లభించేది ఆటలలో ఆటవిడుపు శరీరాన్ని కదిలించి బలాన్ని ఉపయోగించి విజయాన్ని సాధించవచ్చు కానీ ధనుర్విద్య శరీరము మనసు ఆత్మ కలయికతోనే ఏకాగ్రత తో సాధించవలసిన అత్యంత శ్రమతో కూడిన విలువిద్య మనము ఎన్నో పురాణ మరియు చరిత్ర కథలలో ఒక్కొక్క విల్లు కా డుకొన్ని సంవత్సరంలు ఏకాంత ప్రదేశంలో నిరంతరం గురువు శిక్షణలో మాత్రమే గురికాడుగా మారుతాడని తెలుస్తుంది నేటి ప్రపంచ పోటీలలో కానీ జాతీయ పోటీలలో కానీ విలువిద్య అత్యంత విలువైన మరియు కష్టతరమైన విద్య క్రీడలకు నవీన యుగ చరిత్రల లో కనిపిస్తాయి కానీ ధనుర్విద్య మనము దేవతలుగా కొలిచే రూపాలు విలువిద్య తో ముడిపడి ఉంటాయి అద్భుతాలు అనాంతాలు బాణాలతో సాధించే ఎన్నో యదార్ధ గాథలు మనకు గోచరిస్తాయి ఆనాడు గురువు మరియు ఒక వెదురు కట్టేతో ఏదైనా జంతువు నరంతో విలువిద్య నేర్చుకునేవారు సులభమైన అయిన వస్తువుల తో గురువు ఉంటే చాలు విద్య అభ్యసించేవారు నేటి కాలంలో ప్రపంచంలోని అనేక దేశాలు భారతదేశం కంటే అత్యంత ప్రభావంతో ప్రపంచ పోటీల్లో ముందంజలో ఉన్నాయి వాటికి అనుకూలమైన ధనుర్ బాణాలను అత్యంత ఖరీదుతో ఏర్పాటు చేసుకున్నాయి అందుకే ఎక్కువ శాతం ఈ పోటీలలో ఎవరు సామాన్య కుటుంబాల పిల్లలు పాల్గొని పరిస్థితిలో లేదు కానీ ఇండియన్ ప్రీమియర్ లింగులో మాత్రం దేశీయ విల్లులు బాణాలతో 30. 40 మీటర్ల పోటీలలో క్రీడాకారులు ప్రతిభ కనబరచవచ్చు కాంపౌండ్. రీకో పోటీలలో అతి ఖరీదైన విదేశీ అల్యూమినియం బిల్లులు మెటల్ బాణాలు వాడి 60 నుండి 70. 80 మీటర్లలో లక్ష్యాన్ని చేదించాలి రామాయంపేట యువజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ అకాడమీ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాల క్రితం సామాన్య కర్రలతో వెదురు పుల్లలతో సాధన చేపట్టింది అది ఎంతో ప్రతిష్టంగా తీసుకొని కొందరు ఆర్థిక సాయంతో మహారాష్ట్ర రాజస్థాన్ మహబూబ్నగర్ ప్రాంతాల నుండి ఇండియన్ ప్రీమియర్ లీగ్ పోటీకి సంబంధించిన విల్లులు బాణాలను వస్తువులను తెప్పించుకొని సాధన చేయడం జరిగింది టార్గెట్ లక్ష్యం సామాన్య ఫెర్దర్ కూడిన వాటిని ఏర్పాటు చేసుకొని శిక్షణ సాధన జరిగింది.

సీఎం కప్ విలువిద్య పోటీలలో మూడు జిల్లాలలో విలువిద్య లేకపోవడం రామాయంపేట పట్టణం నుండి పోటీలకు రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో డైరెక్ట్ గా రాష్ట్రస్థాయి విలువ పోటీలకు యువజ్యోతి స్పోర్ట్స్ అర్చరి అకాడమీ క్రీడాకారులు చేరుకోవడం జరిగింది కానీ ఆశ్చర్యకరమైన విషయము సాధనలో ఐదు నుండి 15. మీటర్ల వరకు మాత్రమే లక్ష్యాన్నిషేదించే క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలలో 30 నుండి 40 మీటర్లు స్కోర్ సాధించడం అద్భుతమైన విషయమని అక్కడ రాష్ట్రస్థాయి అర్చరివిభాగపు సీనియర్ క్రీడాకారులు కోచులు ప్రశంసించడం జరిగింది రాష్ట్ర విలువిద్య నిర్వహణ అధికారి శంకరయ్య పార్టిసిపేషన్ ధ్రువ పత్రాన్ని హర్షవర్ధన్ కు అందజేశారు ఈ పోటీల్లో కాంపౌండ్ రీకో బాణాలు లేకపోవడంతో ముగ్గురు క్రీడాకారులు ఎంపికైన ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో కస్తూరి హర్షవర్ధన్ పాల్గొని నలభై మీటర్ల పోటీలలో 36 స్కోర్ 30 మీటర్ల పోటీలలో 46 స్కోర్ సాధించడం అద్భుతమైన విషయమని రామాయంపేట యువజ్యోతి అర్చరి అకాడమీ కోచ్ సత్యనారాయణ తెలిపారు చెన్నైలో జరిగే మాస్టర్స్ అర్చరి. పోటీలలో రాష్ట్ర కోచులు ఆహ్వానించడం జరిగిందని ఆయన తెలిపారు అతిపెద్ద టార్గెట్లో సాధించిన అనేక జిల్లాలున్న మెదక్ జిల్లా నుంచి మాత్రం అసాధ్యమైన పోటీలో మంచి స్కోర్ సాధించి రాష్ట్ర స్థాయిలో మెదక్ రామాయంపేట పేరు లెక్కించుకోవడం ఎంతో సంతోషకరమని ఆయన తెలిపారు విలువిద్య అభివృద్ధికి మరియు జాతీయ అంతర్జాతీయ పోటీలకు కావలసిన కాంపౌండ్ మరియు రికో విల్లు బాణాలకు ఎవరైనా ఆర్థిక సాయం అందిస్తే జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ విజయం పట్ల రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ నాలుగో వార్డ్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరాజా గౌడ్ హౌస్ ఆఫీసర్ ఎస్సై బాలరాజు మంజీరా విద్యాలయం ప్రిన్సిపల్ పుట్టి సురేష్ కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి ముదిరాజ్ జిల్లా మహాసభ అధ్యక్షుడు పుట్టి రాజు మార్నింగ్ స్టార్స్ క్రికెట్ సంగం కోఆర్డినేటర్ బసనపల్లి మల్లేశం లయన్ రక్తదాత సమూహ కోఆర్డినేటర్ రాజశేఖర్ రెడ్డి మెదక్ జిల్లా నాగరాజు వీఈటి లు నాగచందర్ పిడి కిరణ్ హాస్యం వ్యక్తం చేశారు.




## ఏడీఈకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టీఆర్వీకేఎస్ నాయకులు

మెదక్, జనవరి 4 సిరి న్యూస్

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు విద్యుత్ శాఖ జిల్లా అధికారి శంకర్, అకౌంట్ ఆఫీసర్ మర్తయ్య, డివిజనల్ ఇంజనీరింగ్ అధికారి చాంద్ షరీఫ్ భాషా, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరింగ్ అధికారి మోహన్ బాబుకు, పుష్ప గుచ్ఛం ఇచ్చి తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం తరఫున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ ఓరం సత్యనారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు అశోక్ ,జిల్లా అధ్యక్షులు రమేష్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్, జిల్లా ఉపాధ్యక్షులు ఉస్మాన్, డివిజన్ అధ్యక్షులు ఆకులు నాగరాజు, డివిజన్ సెక్రెటరీ ప్రతాప్ రెడ్డి ,వర్కింగ్ ప్రెసిడెంట్ తోఫిక్ అలీ ,ఉపాధ్యక్షులు సాయిలు ,డివిజన్ అసిస్టెంట్ సెక్రెటరీ బిక్షపతి ,తదితరులు పాల్గొన్నారు.

# జీవన స్రవంతి పుస్తకావిష్కరణ

**రచయిత టేకులపల్లి గోపాల రెడ్డి మనసుతో తన ఆత్మకథను రాశారు దృష్టిలోపం ఉన్నా తన జీవితంలోని జ్ఞాపకాలను చక్కగా వివరించారు వీక్షణం పత్రికా సంపాదకులు వేణుగోపాల్**

మెదక్, జనవరి 4 సిరి న్యూస్

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విశ్రాంత తెలుగు ఉపన్యాసకులు టేకులపల్లి గోపాల రెడ్డి రచించిన ఆత్మకథ జీవన స్రవంతి రెండవ సంపుటిని వీక్షణం పత్రిక సంపాదకులు వేణుగోపాల్ చేతుల మీదుగా ఆవిష్కరించినట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ మాట్లాడుతూ మెదక్ జిల్లా పోచారం గ్రామానికి చెందిన టేకులపల్లి గోపాల్ రెడ్డి దృష్టిలోపం ఉన్నా కూడా తన మనసులో బాల్యం నుండి నేటి వరకు దాచుకున్న జ్ఞాపకాలను ఆత్మకథ రూపంలో ఆవిష్కరించినందుకు అభినందించారు.కళాశాల తెలుగు విభాగం మరియు తెలంగాణ రచయితల సంఘం మెదక్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి విశ్రాంత తెలుగు ఉపన్యాసకులు, తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వాధ్యక్షులు డాక్టర్ నందినీ సిధారెడ్డి అధ్యక్షులుగా వ్యవహరించారు.ఈ రచన గురించి మాట్లాడుతూ గోపాల్ రెడ్డి తో తనకు గల సాన్నిహిత్యాన్ని గుర్తుచేసుకున్నారు.ఈ రెండవ సంపుటిలో తాను ఉద్యోగంలో చేరినప్పటినుండి పదవీ విరమణ అయ్యేంతవరకు జరిగిన విషయాలను పొందుపరచారని తెలిపారు.తన మనస్సుతోనే అన్నింటినీ వీక్షించి చక్కగా రాశారని అన్నారు. మూడవ సంపుటి కూడా రానున్నదని అభినందించారు.ఈ ఆత్మకథ ను ప్రముఖ ఆంగ్ల ఉపాధ్యాయులు డాక్టర్ బెల్లంకొండ సంపత్ కుమార్ పుస్తక సమీక్ష చేసారు. గోపాలరెడ్డి బాల్యము నుండి ఉద్యోగం లో చేరే వరకు వరకు జరిగిన సంఘటనలను చక్కగా విశ్లేషించారు. వీక్షణం పత్రిక సంపాదకులు వేణుగోపాల్ మాట్లాడుతూ గోపాల్ రెడ్డి జీవితం లోని అనేక అనుభవాలు, కష్టాలు, నష్టాలు, సుఖ దుఃఖాలు, సంఘర్షణలు, భాధలు అన్నీ పుస్తక రూపంలోకి తీసుకురావడం గర్వించదగినదని ప్రశంసించారు.నాలుగేళ్ల వయసులో దృష్టిని కోల్పోయి, బ్రెయిలీ లిపిని నేర్చుకొని , వాటిని అక్షరీకరించిన విధము అందరికీ ఆదర్శమని అన్నారు. తనని ఈ పుస్తకానికి ముందుమాట రాయమని కొరటం, ఆవిష్కరించమని కొరటం తన అదృష్టం అని అన్నారు. టేకులపల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ దురదృష్టవశాత్తు తాను దృష్టిని కోల్పోయినా కూడా చిన్నప్పటినుండి నేటి వరకు జరిగిన అన్ని సంఘటనలను గుర్తుంచుకునే శక్తినీ పరిస్థితులు కల్పించాయని అన్నారు. అలాగే తాను చెప్పిన విషయాలను అన్నింటిని జాగ్రత్తగా అక్షరీకరించిన శ్రీమతి ధూళిపాళ అరుణను హృదయపూర్వకంగా అభినందిం చారు. ఈ విషయంలో తన అర్ధాంగి,



కుమారుడు, కోడలు, మనవరాలు అందించిన సహాయ సహకారాలు మరువలేనివని తెలిపారు. పుస్తక ఆవిష్కరణ తరువాత మొదటి ప్రతిని తన కుమారునికి రెండవ ప్రతిని కోడలికి, మూడవ ప్రతిని మనవరాళ్లకు అందించారు. ఈ రచనను తన అర్ధాంగి కి అంకితం చేసానని అన్నారు. తన జీవన నావ ఈ విధంగా కొనసాగటంలో తన అర్ధాంగి పట్ల కృతజ్ఞతను ప్రకటించుకున్నాడు. ఈ కార్యక్రమంలో డా. నాళేశ్వరం శంకర్, ప్రొఫెసర్ రజనీ, డా . వడ్ల శంకర్, తెలంగాణ రచయితల సంఘం హైదరాబాద్ శాఖ అధ్యక్షులు శ్రీ రాములు, తెలంగాణ రచయితల సంఘం మెదక్ శాఖ అధ్యక్షులు కవిత మాట్లాడారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ వామనమూర్తి, డాక్టర్ శరత్ రెడ్డి, డాక్టర్ తిరుమలరెడ్డి, వేణుగోపాల్ శర్మ, డాక్టర్ అరుంధతి, డాక్టర్ సుధాకర్, డాక్టర్ జ్ఞానానందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ రాగుల సుధాకర్ నిర్వహించారు.

# బ్యాటు పట్టు..కప్పు కొట్టు

- అదృష్టం ఎవరిని వరించనుందో?
- టోర్నీ నిర్వాహణకు బాగారెడ్డి స్టేడియం ముస్తాబు
- నేటినుంచి బాగారెడ్డి స్టేడియం గ్రౌండ్లో ఖిజార్ యాపై టోర్నమెంట్
- 10 రోజుల పాటు సందడిగా మారనున్న స్టేడియం గ్రౌండ్
- విన్నర్ కు రూ.6.11 లక్షలు..
- రన్నర్ కు రూ.3.55 లక్షలు..
- యువతలో క్రీడాస్ఫూర్తిని చాటేందుకే క్రీడలు
- టోర్నీ నిర్వాహకులు ఖిజార్ యాపై



**జహీరాబాద్, జనవరి 4 (సిరిన్యూస్):** జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డి స్టేడియం క్రీడా మైదానం క్రికెట్ నిర్వహణకు ముస్తబైంది. ఈ క్రీడామైదానంలో వివిధ రకాల క్రీడలు ఆడినవారు నేడు వివిధ హోదాల్లో స్థిరపడి అందరికీ ఆదర్శంగ నిలుస్తున్నారు. నాటి క్రికెట్ ప్లేయర్లు నోయల్ డేవిడ్, వీవీఎస్ లక్ష్మణ్, అంబంటి రాయుడు తదితర జాతీయస్థాయి ఆటగాళ్ళు మాజీమంత్రి హరీష్ రావు తదితరులు మొదలుకుని ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి సైతం ఈ గ్రౌండ్లో నిర్వహించిన క్రీడల్లో పాల్గొన్న సందర్భాలు న్నాయి.అలాంటి మహాయెూ ధుల, క్రీడాకారులను, అభిమానులను ఆదర్శంగా తీసుకుని నేటికీ సైతం క్రీడల నిర్వహాణకు బాగారెడ్డి స్టేడియంగ్రౌండ్ వేది కైంది. అందులో భాగంగానే ప్రతియేటా ఈ గ్రౌండ్లో తరుచు వివిధరకాల క్రీడలను నిర్వహి స్తున్నారు.ముఖ్యంగా ప్రతియేటా జడ్పీఎల్ (జహీరాబాద్ ప్రీమియర్ లీగ్) పేరుతో నిర్వహించే క్రికెట్ టోర్నీ ఉత్సాహ భరితంగా కొనసాగుతోంది. అదే తరహాలో గతమూడేళ్ళు గా ఖిజార్ యాపై గోల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ఉత్సహంగ ఆసక్తిగ కొనసాగుతోంది. ఈ క్రీడల్లో జాతీయస్థాయి క్రీడా కారులు పాల్గొంటు యువతను క్రీడలపట్ల ప్రేరేపిస్తున్న తీరు అందరిని ఆకట్టుకుంటుంది. దీంతో ప్రతియేటా ఈ గ్రౌండ్లో నిర్వహించే యువత కేరింతలు కొడుతూ ఉత్సహ భరితంగా క్రికెట్ టోర్నమెంట్ ను ఉత్సాహ భరితంగ చూస్తున్నారు.

## నేటి నుంచి పది రోజుల పాటు క్రికెటర్ టోర్నీ

పట్టణంలోని భాగారెడ్డి స్టేడియం గ్రౌండ్లో ఈనెల 5 నుంచి 14 వరకు ఖిజార్ యాపై గోల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్ కొనసాగనుంది. పది రోజులపాటు నిర్వహించే క్రికెట్ టోర్నీలో 16 జట్లు వివిధ ప్రాంతాల నుండి వచ్చి పాల్గొంటున్నాయి తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక,రాజస్థాన్, గుజరాత్ , అస్సాం, జమ్ము కాశ్మీర్, తదితర ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు ఈ ఖిజార్ యాపై గోల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొంటున్నారని కమిటీ అధ్యక్షులు, మాజీకౌన్సలర్ రాములు నేత, కమిటీ సభ్యులు పగిడిర్రి రాములు నేత, జహంగీర్ మోతిరామ్ తులసీదాసు గుప్తా మహబూబ్ సహాయా పై తదితరులు వివరించారు. అందులో భాగంగా ఈనెల 13న ముగ్గుల పోటీలను కూడా నిర్వహించనున్నా మన్నారు.యువతలో క్రీడా స్ఫూర్తిని చాటే ఉద్దేశంతో ఈ క్రీడలను నిర్వహిస్తున్నామని వారు వివరించారు అందులో భాగంగా ఈ టోర్నీలో పాల్గొని విజేతలుగా నిలిచిన విన్నర్ జట్టుకు రూ.6.11 లక్షలు, రన్నర్ జట్టుకు రూ.3.55లక్షల చొప్పున అందజేయనున్నా మని నిర్వాహకులు, ఉత్సవకమిటి సభ్యులు వివరించారు. పదిరోజుల పాటు బాగారెడ్డి స్టేడియం గ్రౌండ్లో నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్లో ప్రజలు యువత తదితరులు పాల్గొని విజయ వంతం చేయాలని అలాగే విన్నర్, రన్నర్ బహుమతులతో పాటు ప్రతిరోజు క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతులను అందజేస్తు న్నామని వారు చెప్పారు.

## సామాజిక సేవా దృక్పథంతో కార్యక్రమాలు

సామాజిక సేవ ద్రుక్పథంతో జహీరాబాద్ ప్రాంత అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని తరచూ వివిధరకాల సేవా కార్యక్రమా లను నిర్వహిస్తున్నామని ఖిజార్ యాఫైర్ గోల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్ అధినేత, నిర్వాహకులు ఖిజార్ యాఫై తెలిపారు గత మూడు సంవత్సరాల కాలంగా తాను జహీరాబాద్ పట్టణంలో వరల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్ పేరుతో క్రికెట్ టొర్నిని నిర్వహిస్తున్నట్లు వివరించారు తనది జహీరాబాద్ మండలం శేఖాపూర్ గ్రామం కావడంతో ఈ ప్రాంత యువతను ఉత్సాహపరుచడం,క్రీడలపట్ల ప్రోత్సహించే ఉద్దేశంతోనే ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నా మన్నారు.10రోజుల పాటు కొనసాగే ఈ పోటీలను చూసేందుకు గాను పరిసర ప్రాంతాలకు చెందిన యువత క్రికెట్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని క్రీడలను తిలకించి సంబరపడాలని ఆయన కోరారు. జహీరాబాద్ ప్రాంతంలో వివిధ రకాల సామాజిక కార్యక్రమాలను చేస్తున్నామన్నారు.





# పడిపోయిన విద్యుత్ స్తంభం

- నిరుపయోగంగా ట్రాన్స్ ఫార్మర్
- నిలిచిన విద్యుత్ సరఫరా
- వాడిపోతున్న పంటలు
- రెండు నెలలుగా అన్నదాతల అవస్థలు
- పట్టించుకోని అధికారులు

**ఝరాసంగం, జనవరి 3(సిరి న్యూస్):** ఝరాసంగం మండలంలోని బొప్పన్ పల్లి గ్రామ శివారులో 11 కేవీ విద్యుత్ స్తంభం పడిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయి గత రెండు నెలలుగా ట్రాన్స్ ఫార్మర్ నిరుపయోగంగా మారింది. ట్రాన్స్ ఫార్మర్ ద్వారా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో వ్యవసాయ విద్యుత్ బోర్ల మోటార్లు పనిచేయడం లేదు. ట్రాన్స్ఫారం కింద బోర్ల ద్వారా సాగు చేస్తున్న రైతుల పంటలు ఎండు ముఖం పట్టడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నేలకొరిగిన విద్యుత్ స్తంభాన్ని మరమ్మత్తులు చేసి విద్యుత్ సరఫరా చేయాలని రైతులు విద్యుత్ అధికారులను గత రెండు నెలలుగా మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని సంబంధిత రైతులు శుక్రవారం మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ లో ఆందోళన వ్యక్తం చేశారు.మరోసారి తమ మొరను అధికారులకు చెప్పుదామని సబ్ స్టేషన్ కు వస్తే విద్యుత్ ఏఈ, లైన్మెన్ ఎవరూ కూడా అందుబాటు లేకపోవడంతో రైతులు ఆవేదన కనపరిచారు.గత రెండు నెలలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్న అధికారులు స్పందించడం లేదని వారు వాపోయారు.సంబంధిత సిబ్బంది డిమాండ్ మేరకు పదివేల రూపాయలు ఇవ్వడానికి తాము అంగీకరించిన పనులు మాత్రం చేయడం లేదన్నారు.తమ పొలాల్లో పంటలు ఎండు ముఖం పట్టిన అధికారులు కనికరించడం లేదని విద్యుత్ అధికారుల పని తీరు వల్ల తాము నష్టపోతున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించి తమను ఆదుకోవాలని రైతులు రహీం,గఫార్, నిజాముద్దీన్ కోరారు.

# సెంట్రల్ బ్యాంకు ద్వారా సకాలంలో రుణాల మంజూరు

- వ్యాపారస్తులు వినియోగించుకొని అభివృద్ధి చెందాలి
- హైదరాబాద్ జోన్ అధిపతి ధారాసింగ్ నాయక్
- రామాయంపేటలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన బ్యాంకు భవనం ప్రారంభం



**రామయంపేట జనవరి 4 సిరి న్యూస్ :** దేశంలో ఉన్న సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా రైతులకు, వ్యాపారస్తులకు, చిరు మధ్యతరగతి వారికి ఆలస్యం లేకుండా సకాలంలో రుణాలను మంజూరు చేస్తున్నామని ఆ బ్యాంకు హైదరాబాద్ జోన్ ఆధిపతి ధారా సింగ్ నాయక్ వెల్లడించారు..బ్యాంకు ద్వారా అందించే రుణాలతో వ్యాపారాలు అభివృద్ధి చేసుకొని బ్యాంకు ను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని సెంట్రల్ బ్యాంక్ హెడ్ ధారాసింగ్ నాయక్ అన్నారు.రామాయంపేట మండల కేంద్రంలో శనివారం నూతన బ్యాంకు భవనాన్ని ఆయన ప్రారంభించారు. రామాయంపేటలో 1971లో సెంట్రల్ బ్యాంక్ ప్రారంభించామని,నేటికి 43 సంవత్సరాలు పూర్తయిందని, 90 కోట్ల టర్నోవర్ తో బ్యాంకు ముందుకు సాగుతుందని తెలిపారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు డిజిటల్ సేవలను అందుబాటులోకి తెచ్చామని, ఈ అవకాశాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రోజు రోజుకు సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా ఖాతాదారులను సాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ హెడ్ కృష్ణమోహన్, బ్యాంకు మేనేజర్ డి.బీముడు నాయక్, మున్సిపల్ కౌన్సిలర్ దేమే యాదగిరి, ఖాతాదారులు ఎన్ని శెట్టి సంతోష్, పబ్బ చంద్రం, బ్యాంకు సిబ్బంది జన్ను ప్రసాద్, భరద్వాన్ పాన్ లాల్ తో పాటు వివిధ ప్రాంతాల నుండి సెంట్రల్ బ్యాంకు మేనేజర్ లు, తదితరులు పాల్గొన్నారు.



# కేతకీ సంగమేశ్వర స్వామిని దర్శించుకున్న ఎస్పీ

- పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అర్చకులు
- స్వామివారికి రుద్రాభిషేకం, జల లింగానికి ప్రత్యేక పూజలు చేసిన ఎస్పీ రూపేష్
- ఎస్పీని సన్మానించిన ఈవో శివ రుద్రప్ప

**ఝరాసంగం , జనవరి 4 (సిరి న్యూస్) :** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి దేవాలయానికి శనివారం కుటుంబ సమేతంగా సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ దర్శించుకున్నారు.ముందుగా ఆలయ రాజగోపురం ముందు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ గర్భగుడిలోని పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి కి రుద్రాభిషేకం నిర్వహించారు.ఆలయ ఆవరణలోని అమృత గుండంలో జల లింగానికి ప్రత్యేక పూజలు చేసి గుండం పూజా నిర్వహించారు.ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదములు అందజేశారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి శివ రుద్రప్ప పూలమాల శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డిఎస్పి రామ్మోహన్ రెడ్డి,జహీరాబాద్ రూలర్ సిఐ హనుమంతు,ఎస్.ఐ టి.నరేష్,ఆలయ రికార్డ్ అసిస్టెంట్ లు,రమేష్,వీరన్న తదితరులు ఉన్నారు.

# హత్య కేసులో.. నిందితుడి అరెస్ట్

- ఆమెతో ఏడాది నుంచి సహజీవనం చేస్తున్న నిందితుడు
- ఇద్దరి మధ్య డబ్బుల విషయంలో గొడవలు రావడంతో హత్యచేసిన సూరజ్‌కుమార్ చంద్రవంశీ

**మనోహరాబాద్, జనవరి 4 సిరి న్యూస్ :** ఒక మహిళను నమ్మించి సహజీవనం చేస్తూ హత్యచేసిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తూప్రాన్ సీఐ రామకృష్ణ, మనోహరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్ లు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బీహార్ కు చెందిన సూరజ్ కుమార్ చంద్ర వంశీ అనే వ్యక్తి బీహార్ లో రిక్షా నడుపుతూ రజిని దేవి అనే మహిళతో పరిచయం ఏర్పరచుకొని శారీరక సంబంధం పెట్టుకొని బీహార్ లోని ముజఫర్ పూర్ లో వారిద్దరూ సహజీవనం చేశారు. 2023 అక్టోబర్ నెలలో కళ్ళకల్ శివారులోని గీతా ప్యానెల్ ప్రొడక్ట్స్ కంపెనీ కి వచ్చి భార్యాభర్తలమ అని చెప్పి కంపెనీలో పని చేయడం ప్రారంభించారు. కంపెనీలో పనిచేస్తున్న సమయంలో డబ్బుల విషయంలో వీరి మధ్య గొడవలు జరిగాయి. 18.11.2023 నాడు కిరాణా సామాను,మద్యం కొనుగోలు చేసి,వారి గదికి తిరిగి వెళ్ళి మద్యం సేవిస్తూ రజనీ దేవిని డబ్బు అడిగాడు, అందుకు ఆమె నిరాకరించి, నీవు కాకపోతే నేను మరొకరితో కలిసి ఉంటాను అని చెప్పగా..ఆమె మాటలకు కోపోద్రిక్తుడైన అతడు ఆమెను చంపి డబ్బులు తీసుకోవాలని నిర్ణయించుకున్నాడు. స్నేహంగా నటిస్తూ, ఆమె చున్నిని గొంతుకు చుట్టి ఊపిరాడకుండా చేసి చంపేసి ఆమె జీతం డబ్బులలో నుండి 7 వేలు తీసుకుని, గదికి తాళం వేసి పారిపోయి దొంగిలించిన డబ్బులో నుండి రూ.1500 లతో అతను ఒక ఫోన్‌ను కొనుగోలు చేశాడు. మిగిలిన 5,500 ఢిల్లీలో తన వ్యక్తిగత అవసరాలకు ఖర్చు చేశాడు. మళ్ళీ పనికోసం తిరుగుచుండగా శుక్రవారం నాడు తూప్రాన్ సీఐ రంగ కృష్ణ, మనోహరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్ , సిబ్బంది కలసి చాకచక్యంగా నేరస్తున్ని పట్టుకొన్నారు. నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని వారు. తెలిపారు.

# రోడ్డు ప్రమాదాలు నివారించాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్



**సంగారెడ్డి, జనవరి 4(సిరిన్యూస్):** రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సంగారెడ్డి జిల్లా నుండి రెవెన్యూ శాఖ , పోలీస్, రవాణా, రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లు) వద్ద ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ట్రాఫిక్ సమస్యలను తొలగించడానికి సిఎస్ ఆర్ ఫండ్స్ కింద పోలీస్ శాఖకు మోటార్ బైకులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించే విధంగా అవగాహన కార్యక్రమాలు కల్పించడం, పాఠశాలలు, కళాశాలల వద్ద ట్రాఫిక్ రూల్స్ తెలిపే విధంగా సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు . రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా జిల్లాలో ప్రతి మూడు మాసాలకు ఒకసారి సంబంధిత అధికారులతో సమీక్షలు నిర్వహించడం జరుగుతుందని అవుతుందని తెలిపారు . ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల, కళాశాలల విద్యార్థులతో రోడ్డు భద్రతా ప్రమాణాలపై ర్యాలీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రోడ్డు భద్రతా మాసోత్సవ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ విస్తృతంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో బ్లాక్ స్పాట్ లను గుర్తించి ఆయా ప్రాంతాల్లోని ప్రమాదాలనివారణచర్యలు చేపట్టాలని తెలిపారు . విద్యార్థులచే ప్రతి మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం ఆదేశించిన విధంగా ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు . రవాణా శాఖ, పోలీస్ శాఖ,




విద్యాశాఖ, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ మాధురి ( రెవెన్యూ ), అదనపు ఎస్పీ సంజీవరావు, జిల్లా రవాణా శాఖాధికారిణి ఏం.అరుణ , ఈ ఈ ఆర్ &బి రవీందర్,ఈ ఈ పి ఆర్ జగదేశ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి

- వైఎస్ హయాంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి
- రేవంత్ రెడ్డి సైతం మహిళలను కోటీశ్వరులను చేస్తానని హామీ ఇచ్చారు
- ఇచ్చిన హామీని అమలు చేసే తీరుతారు
- టీజీఐఐసీ చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి
- పారిశుద్ధ్య కార్మికుల స్వెటర్లు పంపిణీ చేసిన నిర్మల జగ్గారెడ్డి

**రామచంద్రాపురం, జనవరి 4 ( సిరి న్యూస్) :** రాష్ట్రంలో మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని టీజీఐఐసీ చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి తెల్లాపూర్ లో అమృత సత్తయ్య కొల్లూరి ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు కొల్లూరి సత్తయ్య, కౌన్సిలర్ కొల్లూరి భరత్ ఆధ్వర్యంలో చేపట్టిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా




సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. మున్సిపాలిటీలో పనిచేసే 200 మంది పారిశుద్ధ్య కార్మికులకు స్వెటర్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారని తెలిపారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం మహిళలను కోటీశ్వరులను చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని తెలిపారు. మహిళలు చదువుతూనే అన్ని రంగాల్లో రాణిస్తారు అన్న లక్ష్యంతో నాడు సావిత్రిబాయి పూలే మహిళలు చదువుకునే విధంగా ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు. నాటి ఆమె కృషి వల్లనే నేడు తాము చదువుకొని ఈ స్థాయిలో ఉన్నామని తెలిపారు. అలాంటి మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. కొల్లూరి సత్తయ్య ఎడ్యుకేషనల్ సొసైటీని ఏర్పాటు చేసి కుల మతాలకు కతీతంగా పేద విద్యార్థులకు విద్యను అందించడం ఆనందంగా ఉందని తెలిపారు. పేదల అభివృద్ధి కోసం వారు చేస్తున్న కృషి హర్షదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు చిలకమర్రి ప్రభాకర్ రెడ్డి, అరుణ్ గౌడ్, నవీన్ గౌడ్ తూర్పు శ్రీనివాస్, తెల్లాపూర్ సొసైటీ చైర్మన్ మల్లెపల్లి బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.